## క్లుప్తంగా

### ఎమ్మార్సీకి ఫర్నీచర్ బహూకరణ



ఫర్నీచర్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

వెలిగండ్ల: దాతల దాతృత్వం అభినందనీయమని ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మార్సీకి దాతలు ఫర్నీచర్‌ను శనివారం అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు దుగ్గెంపూడి రామిరెడ్డి బీరువా, ఉపాధ్యాయుడు గొరిగె వెంకటప్రసాద్ టేబుల్‌ను, విశ్రాంత ఉపాధ్యాయుడు దేవిరెడ్డి రామిరెడ్డి కుర్చీ అందజేశారు. దాతలను ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, హెచ్‌ఎం బి. రాఘవాచారి, సైకం శ్రీనివాసులురెడ్డి, గజ్జల తిరుపతిరెడ్డి, చల్లా సత్యనారాయణ, ఉపాధ్యాయులు సన్మానించారు.

### ఉజ్వల భవిష్యత్‌కే డిజిటల్ విద్య ప్రోత్సాహం



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు, హెచ్‌ఎం

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ పొందేందుకే ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను అందజేస్తుందని ఎంఈఓలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం హెచ్ ఎం ఎం కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



బహుమతులందిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

కనిగిరి రూరల్: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి. పోటీల్లో సుమారు 62 మంది బాలికలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. పాఠశాల హెచ్‌ఎం కలువ విజయలక్ష్మి, వాసవీ వనితా క్లబ్ సభ్యులు కోటా సుధారాణి, మునగా శ్రీలక్ష్మి, అచ్చు లక్ష్మీ, ధనలక్ష్మి, నందినిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పీడీ పాశం సుశీల పాల్గొన్నారు.

### 15 మద్యం సీసాలు స్వాధీనం




స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: పొరుగు రాష్ట్రం నుంచి అనుమతి లేకుండా తరలిస్తున్న 15 ఫుల్ మద్యం బాటిళ్లను స్థానిక టోల్ ప్లాజా వద్ద శనివారం ఉదయం పోలీసులు స్వాధీనం చేస్తున్నారు. ఎస్పీ మలికా గర్గ్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు, సింగరాయకొండ ఎస్సైలు ఖాదర్‌బాషా, శ్రీరామ్, సెబ్ అధికారులు, సిబ్బందితో కలిసి టంగుటూరు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఉదయం 6 గంటల సమయంలో బెంగళూరు నుంచి రేపల్లె వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో బాపట్ల జిల్లా చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన పులి సురేంద్ర 100 పైపర్స్ 7, బ్లాక్ అండ్ వైట్ 3, బ్లెండర్స్‌ప్రైడ్ 5.. మొత్తం 15 ఫుల్ బాటిళ్ల అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్
- పొన్నలూరులో స్వయం సహాయ సంఘాలకు రూ.3.20 కోట్లు పంపిణీ



పొన్నలూరులో మహిళలకు చెక్కు అందజేస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా కృసి చేస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పొన్నలూరులో శనివారం 17 స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.3.20 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళలకు పూర్తి స్థాయి రుణమాఫీ చేశారన్నారు. అలాగే సున్నా వడ్డీ నగదును నేరుగా మహిళల పొదుపు ఖాతాలకు ఏటా ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. దీంతో పాటు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఏటా రూ.18750 నగదు అందజేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం కాగా, నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రుణమాఫీతో పాటు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, ఏరియా కోఆర్డినేటర్ సనిత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కనపర్తి గోవిందమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఏపీఎం సురేష్, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

# పెంచిన పెన్షన్‌తో అవ్వాతాతకు భరోసా

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పెన్షన్‌ను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం(పామూరు): పెంచిన పెన్షన్ అవ్వాతాతల్లో ఆర్థిక భరోసా నింపిందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం సచివాలయంవద్ద శనివారం సాయంత్రం ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అధ్యక్షతన పెంచిన పింఛన్ నగదు పంపిణీ, నూతన పెన్షన్‌ల పంపిణీలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 35 సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికగా అమలు చేస్తూ రూ.2.50 లక్షల కోట్ల నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాకే ప్రభుత్వం జమ చేసిందన్నారు. మండలంలో ప్రతినెలా 5774 మందికి రూ.1.74 కోట్ల పెన్షన్ పంపిణీ చేస్తుండగా నియోజకవర్గంలో ప్రతినెలా ఒకటో తేదీన మొత్తం రూ.12 కోట్ల మొత్తాన్ని పెన్షన్‌రూపంలో వలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. కనిగిరిలో శుక్రవారం చంద్రబాబు ఎన్నికల సభ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. మరోమారు ప్రజలను మోసంచేసి గద్దెనెక్కాలనే లక్ష్యంతో టీడీపీ నాయకులు ఇళ్లకు వచ్చి మోసపూరిత మాటలు చెబుతారని వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు.

#### జెడ్పీటీసీ భవన ప్రారంభం

సీఎస్‌పురంలో సచివాలయ సముదాయం సమీపంలో రూ.5 లక్షల జెడ్పీ నిధులు, రూ.7.50 లక్షల జెడ్పీటీసీ సొంత నిధులు మొత్తం రు.12.50 లక్షలతో నూతనంగా నిర్మించిన జెడ్పీటీసీ భవనాన్ని శనివారం సాయంత్రం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ తిరుపతిరెడ్డి, పాలడుగు మల్లికార్జునరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర



క్రీడాకారులతో చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

కనిగిరి రూరల్: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకే సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే ఆడుదాం ఆంధ్ర క్రీడల లక్ష్యంగా తెలిపారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, తమ్మినేని సుజాత, కమిషనర్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, కో ఆప్షన్ సభ్యులు ఖాజా, లింకన్, కౌన్సిలర్లు దేవకి సత్యావతి, దేవరాజ్, దాసరి మురళీ, అరుణోదర్, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, పీడీలు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

హనుమంతునిపాడు: ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 10 నుంచి 23 వరకు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో జరిగే క్రీడలు విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీఓ కె.లలిత, కో ఆర్డినేటర్ షేక్ జిలానీ, కమిటీ సభ్యులు ఎంఈఓ పెద్దిరాజు, ఎస్.రమణయ్య, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఏఓ జీవీ క్రిష్ణారావు పాల్గొన్నారు.

# బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం



సంతోష్ బంధువులకు నగదు అందిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

టంగుటూరు: నిమ్మకాయలు కోస్తూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన జయవరం ఎస్సీ కాలనీకి చెందిన బాలుడు సంతోష్ వైద్య ఖర్చులకు యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.10 వేలు అందించారు. సంతోష్ తల్లి కొన్నేళ్ల క్రితం మరణించింది. తండ్రి ఆదరణ లేని బాలుడికి యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాధురి నర్సింగ్ హోమ్ డాక్టర్ కృష్ణారావు రూ.5 వేలు, కొందరు దాతలు రూ.5 వేలు అందించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ 10 గృహాల మీదుగా తక్కువ ఎత్తులో వెళ్తోందని, ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు. దేవరపల్లు చంద్రశేఖర్, గద్దల సురేష్, తలారి కోటేశ్వరరావు, వీరమల్లి అజయ్, గరికముక్కల మూర్తి, ఇత్తడి అజయ్, యరచర్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఐని సన్మానించిన నేతలు



సీఐని సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: పామూరు సర్కిల్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం రామానాయక్‌ను శనివారం పామూరు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సీఐని కలిసిన వారిలో పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, షేక్.అబ్దుల్, చెనికల శ్రీను, జె.గోవిందయ్య, శ్రీరాం శ్రీను, నీరుకట్టు నాయబ, షేక్.షబ్బీర్, షేక్.నాయబ, చిన హాజీ, చింతం బాలిరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, ఏఏటీ నాయబ, పి.యోగీశ్వరరెడ్డి, సలీం పలువురు పాల్గొన్నారు.

### రేపు కొండపిలో పింఛన్ల పంపిణీ

కొండపి(సింగరాయకొండ): కొండపి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వైఎస్సార్ పింఛను కానుకను రాష్ట్ర ప్రభుత్వం 2,750 రూపాయల నుంచి 3 వేల రూపాయలకు పెంచింది.

ఈ సందర్భంగా ప్రత్యేక పింఛను పంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొంటున్నారని, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ రమణమూర్తి ఒక ప్రకటనలో కోరారు.

# సంక్షేమమే ధ్యేయంగా జనరంజక పాలన



రెడ్డిగారిపల్లెలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, నాయకులు

- రూ.28.26 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

సీఎస్‌పురం(పామూరు): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు మండలంలోని రెడ్డిగారిపల్లె గ్రామంలో సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో రూ.10 లక్షల జీజీఎంపీ నిధులతో వేసిన సీసీరోడ్డు, ఎస్సీకాలనీలో రూ.8 లక్షల జెడ్పీ నిధులతో వేసిన కల్వర్టు, నాడు- నేడు కింద రూ.10.26 లక్షలతో ఆధునీకీకరించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే బుర్రా స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పేదల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధికోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు సీసీరోడ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ వంటి అభివృద్ధి పథకాలు నిర్వహించి గ్రామాలను అభివృద్ధికి పట్టుకొమ్ములుగా నిలిపారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, అంబాల చిన వెంకటరెడ్డి, సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు, అంబాల శేఖర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, ఆశం చినబాలిరెడ్డి, బొట్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### 10న మండలస్థాయి పోటీలు

పీసీపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు సచివాలయ స్థాయిలో పూర్తయినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. వీటిలో గెలుపొందిన విజేతలకు మండల స్థాయిలో ఈ నెల 10న పీసీపల్లిలో నిర్వహిస్తామన్నారు. సచివాలయ స్థాయిలో గెలుపొందిన విజేతలు మండల స్థాయిలో గెలిస్తే నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తామన్నారు.

# క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేత



పచ్చవలో విజేతలతో నాయకులు, ఉపాధ్యాయులు

జరుగుమల్లి: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికలు ప్రతిభ చాటారు. వాలీబాల్‌లో బాలురు, బాలికలు, ఖోఖోలో బాలికలు, క్రికెట్‌లో బాలురు, బ్యాడ్మింటన్‌లో బాలురు, కబడ్డీలో బాలికలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు, షీల్డులను వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రయ్య అందించారు. కార్యక్రమంలో హెచ్ ఎం ఎ.వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య, సొసైటీ అధ్యక్షుడు తాటికొండ బ్రహ్మయ్య, పాఠశాల పీడీ పాలేటి రమేష్, సచివాలయ కార్యదర్శి సవలం శాంతి, వీఆర్‌ఓ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లీనా రాఫెల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ.. గర్భిణులు పాలు, కోడిగుడ్లు, చిక్కీలు, రాగి, గోధుమ, ఎండు ఖర్జూరాలు తదితర పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతోపాటు పుట్టబోయే బిడ్డ బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులపై అప్రత్తంగా ఉండాలని సూచించారు. ఏఎన్‌ఎం భారతి, ఎమ్ఎల్‌హెచ్‌పీ అనిత, సురేష్ పాల్గొన్నారు.

### కాటంరాజు ఆలయానికి భూమిపూజ



కాటంరాజు ఆలయానికి భూమిపూజచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ముండ్లపాడులో నూతనంగా నిర్మించతలపెట్టిన కాటంరాజు ఆలయానికి శనివారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి విగ్రహ ప్రతిష్ట నిర్వహించాలని ఆకాంక్షించారు. లాకా వెంగళరావు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.